ఇక్కడ 30... అక్కడ 20!

జంగ్ తెలంగాణ



కొత్తగూడెం బరిలో 30 మంది అభ్యర్థులు..

సూపర్‌బజార్(కొత్తగూడెం): అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్లు వేసిన అభ్యర్థుల ఉపసంహరణ ప్రక్రియ బుధవారం ముగిసింది. కొత్తగూడెం నియోజకవర్గంలో మొత్తం 36 మంది నామినేషన్లు వేయగా స్క్రూటినీలో ఇద్దరు అభ్యర్థులు తిరస్కరణకు గురయ్యారు. తాజాగా బుధవారం జరిగిన నలుగురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో కొత్తగూడెం నియోజకవర్గ ఎన్నికల బరిలో ప్రధాన పార్టీల నుంచి 11 మంది, 19 మంది స్వతంత్రులు మొత్తం 30 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

ఇల్లెందులో 20 మంది..

ఇల్లెందు: ఎన్నికల నామినేషన్ల ఉప సంహరణ పూర్తయింది. బుధవారం ఎన్నికల అధికారి జే.కాశయ్య ఇల్లెందులోని తన చాంబర్‌లో ఉపసంహరణ ప్రక్రియను ప్రారంభించారు. 30 మంది అభ్యర్థులు తమ నామినేషన్లు చెల్లుబాటులో ఉండగా 10 మంది ఉపసంహరించుకున్నారు. 20 మంది పోటీలో ఉన్నారు. నామినేషన్లు ఉపసంహరించుకున్న వారిలో కొంతమంది డమ్మీ అభ్యర్థులు, మరికొంత మంది రెబల్ అభ్యర్థులు ఉన్నారు.

రెండు ఈవీఎంలు...

ఇల్లెందు అసెంబ్లీ బరిలో 20 మంది అభ్యర్థులు నిలవడంతో రెండు ఈవీఎంలు ఏర్పాటు చేయాల్సిన ఉంది. 16 మంది వరకు ఒక ఈవీఎం ఉంటుండగా... 20 మంది పోటీలో ఉండడంతో రెండు ఈవీఎంలు ఉంటాయని అధికారులు ప్రకటించారు. అయితే జాతీయ, ప్రాంతీయ పార్టీలు అన్నీ మొదటి ఈవీఎంలో చోటు దక్కే అవకాశం ఉంది. ఇండిపెండెంట్లు, పార్టీలు, రిజిస్ట్రేషన్ లేని స్వతంత్రులు రెండో ఈవీఎంలో చోటు దక్కనుంది.

ఇల్లెందులో ఎమ్మెల్యే అభ్యర్థులు...

బీఆర్ఎస్ పార్టీ	బానోతు హరిప్రియ
కాంగ్రెస్ పార్టీ	కోరం కనకయ్య
సీపీఎం	దుగ్గి కృష్ణ
బీఎస్పీ	బాదావత్ ప్రతాప్
బీజేపీ	డి.రవీంద్ర నాయక్
గోండ్వానా దండకారణ్య పార్టీ	కోడి నాగరాజు
ఆజాద్ పార్టీ	జార భిక్షం
బహుజన ముక్తి పార్టీ	రమణాల లక్ష్మయ్య
విద్యార్థుల రాజకీయ పార్టీ	లకావత్ ప్రసాద్
భారత చైతన్య యువజన పార్టీ	వాసం రామకృష్ణ
ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్	చీమల వెంకటేశ్వర్లు

స్వతంత్ర అభ్యర్థులు

గుమ్మడి అనురాధ, ఆరెం విజయచందర్, మోకాళ్ల కృష్ణ, గుగులోతు భద్రూ, ముక్తి రాజు, మూతి ముత్తమ్మ, మెస్సు ఉషారాణి, పోలెబోయిన రవి, గుగులోతు సాయికుమార్

కొత్తగూడెంలో ఎమ్మెల్యే అభ్యర్థులు..

బీఆర్ఎస్ పార్టీ	వనమా వెంకటేశ్వరరావు
సీపీఐ	కూనంనేని సాంబశివరావు
ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్	జలగం వెంకటరావు
బీఎస్పీ	యెర్రా కామేష్
ధర్మసమాజ్ పార్టీ	కొప్పుల జీవన్
అలయన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్ పార్టీ	తల్లాడ వెంకటేశ్వర్లు
యువతరం పార్టీ	పాత్రు ప్రవీణ్‌కుమార్
పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా	ముక్కు వెంకటనర్సారెడ్డి
భారత చైతన్య యువజన పార్టీ	కవుడగాని శ్రీనివాసరావు
జనసేన పార్టీ	లక్కినేని సురేందర్‌రావు
గోండ్వానా దండకారణ్య పార్టీ	సనప కోటేశ్వరరావు

స్వతంత్ర అభ్యర్థులు... అవుటపల్లి రామలింగేశ్వర్, షేక్ ఆజాం, ఇమంది ఉదయ్‌కుమార్, కటుకోజ్వల నాగేశ్వరరావు, కొయ్యల సరిత, గుమలాపురం సత్యనారాయణ, ఉండేటి చెన్నయ్య, తుమ్మలపల్లి రాంబాబు, తాండ్ర వెంకటేశ్వర్లు, దొడ్డపనేని శేషగిరిరావు, శ్రావణబోయిన నర్సయ్య, బర్ల వెంకటరావు, కొమరం బుచ్చయ్య, మాళోత్ శ్రీనివాస్, సూరెడ్డి రమణారెడ్డి, భానోత్ రమేష్, కల్తి లెనిన్, గుజ్జుల వేణుగోపాలరెడ్డి, మారం శ్రీనివాసరెడ్డి

క్లుప్తంగా

మార్పు కోసం ప్రయత్నం చేద్దాం..

చుంచుపల్లి: మార్పు కోసం తన ప్రయత్నంలో అందరూ భాగస్వాములు కావాలని, సమస్యల పరిష్కారానికి మార్గం చూపే నాయకుడిని వచ్చే ఎన్నికల్లో ఎన్నుకోవాలని ఆజాద్ అధికార సేన పార్టీ బలపరుస్తున్న కొత్తగూడెం నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి ఇమంది ఉదయ్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం కొత్తగూడెంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రోజుకో పార్టీ పూటకో కండువాను మార్చే నేతలను ఇంటిదారి పట్టించాలన్నారు. ఇంతకాలం అభివృద్ధి అనే మాయమాటలతో కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలను మోసం చేస్తూ వచ్చారని ఆరోపించారు. అందుకే మన కొత్తగూడేన్ని మనమే మార్చుకుందామని పిలుపునిచ్చారు. ఇమంది గణేష్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై పోరాడింది బీఎస్పీనే..

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం నియోజకవర్గంలోని సమస్యలపై పోరాడింది బీఎస్పీనే అని ఆ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి యెర్రా కామేష్ అన్నారు. మన కొత్తగూడెం – మన కామేష్ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాట్లాడుతూ.. కొత్తగూడెంలో సమస్యలు తాండవిస్తుంటే కౌన్సిలందరూ సంతలో గొర్రెల మాదిరిగా అమ్ముడుపోతున్నారని విమర్శించారు. స్వచ్ఛమైన పాలన బీఎస్పీతోనే సాధ్యమవుతుందని అత్యధిక మెజారిటీతో తెలిపించాలని కోరారు. సాయి, వినయ్, సోను, హరికృష్ణ, గౌతమ్, బన్ను తదితరులు పాల్గొన్నారు.

విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి

ఇల్లెందురూరల్: ఎన్నికల విధుల్లో భాగంగా పోలింగ్ బూత్‌ల వద్దకు వచ్చే అధికారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పంచాయతీ కార్యదర్శులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఎంపీడీఓ బాలరాజు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలింగ్‌కు రెండు రోజుల ముందే పోలింగ్ బూత్‌ల వద్ద సౌకర్యాలను పూర్తిస్థాయిలో సరిచూసుకోవాలని సూచించారు. పోలింగ్‌కు ఒకరోజు ముందు పోలింగ్ బూత్‌ల వద్దకు చేరుకునే అధికారులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను పర్యవేక్షించాలన్నారు. పోలింగ్ రోజున ఉదయం నుంచి సాయంత్రం పోలింగ్ పూర్తయ్యే వరకు కేంద్రం వద్దే ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం..

సింగరేణి(కొత్తగూడెం): కాంగ్రెస్ బలపరిచిన కొత్తగూడెం నియోజకవర్గ సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని సాంబశివరావు గెలుపుకు కాంగ్రెస్, సీపీఎం కార్యకర్తలు కృషి చేయాలని, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మంచికంటి భవన్‌లో నియోజకవర్గ కన్వీనర్ కాసాని ఐలయ్య అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశం జరిగింది. మాట్లాడుతూ.. కొత్తగూడెంలో రాజకీయ టూరిస్ట్ జలగం వెంకటరావు, అవకాశవాది వనమా వెంకటేశ్వరరావును ఓడించి ప్రజాస్వామికవాది కూనంనేనిని గెలిపించాలన్నారు. వామపక్షాల అభ్యర్థులు ప్రజాస్వామ్య రక్షణకై నిలబడతారన్నారు. కమ్యూనిస్టులు లేని అసెంబ్లీలో ప్రజా సమస్యలు వెలుగులోకి రావాలని, ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులను గెలిపిస్తే ప్రజాగొంతుకగా పనిచేస్తారన్నారు.

ఫిల్టర్ బెడ్‌లో ఫంగస్



నీటిలో తేలియాడుతున్న ఫంగస్

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని ఫిల్టర్ బెడ్‌లో ఫంగస్ తెప్పలు దర్శనమిస్తున్నాయి. గనిలోని వచ్చిన రావాటర్‌ను గోదావరి ఇసుక ద్వారా క్లీన్ చేసి వాటిలో క్లోరిన్ వేసి శుభ్రం చేసి, ఫిల్టర్ అయిన తరువాత వాటిని కాలనీలకు విడుదల చేయాల్సి ఉంది. అయితే ఈ ఇసుక మార్పిడికి యాజమాన్యం రూ.లక్షలు వెచ్చించి టెండర్ కట్టబెట్టి, ఆయా పనులను పర్యవేక్షించేందుకు సిబ్బందిని కూడా నియమించారు. కానీ ఆ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా కాంట్రాక్టర్ గోదావరి ఇసుకకు బదులుగా లోకల్ ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తెప్పించి నామమాత్రంగా వాటన్‌ను క్లీన్ చేస్తున్నారు. ప్రతీ 15 రోజులకోసారి ఇసుకను మార్చాల్సి ఉండగా, సదరు కాంట్రాక్టర్ చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో ఫిల్టర్‌బెడ్ నిండా ఫంగస్ (పాకురు తెట్టలు తెట్టలుగా) నీటిపైన తేలియాడుతోంది. ఈ నీటిని కాలనీలలో విడుదల చేయటం వలన వాటిని తాగిన సిబ్బంది రోగాల బారిన పడుతున్నారని కార్మికులు ఆవేదన చెందుతున్నారు. ఈ విషయం సింగరేణి విజిలెన్స్ విభాగానికి తెలియటంతో రెండు రోజుల క్రితం ఫిల్టర్ బెడ్‌ను పరిశీలించి అందులోని నీటిని ల్యాబ్‌కు పంపించారు. ఇదంతా కార్పొరేట్ కార్యాలయానికి 300 మీటర్ల దూరంలో ఉన్న ఫిల్టర్ బెడ్ దుస్థితి. ఈ కార్పొరేట్ కార్యాలయంలో డైరెక్టర్లు, జీఎంలు, డీజీఎంలు, ఇతర సివిల్ అధికారులు, ఉద్యోగులు ఉన్నప్పటికీ కనీసం ఎవరికీ కార్మికుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరచక పోవటం విచారకరం.

కాంగ్రెస్‌తోనే బంగారు భవిష్యత్



బయ్యారం: ఉప్పలపాడు రోడ్డుషోలో మాట్లాడుతున్న కనకయ్య



ఇల్లెందు: కరపత్రాలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ డీవీ, నాయకులు

బయ్యారం/గార్ల: కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ప్రజలకు బంగారు భవిష్యత్ ఉంటుందని పార్టీ ఇల్లెందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య తెలిపారు. అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారంటీలకు మంచి స్పందన వస్తోందని చెప్పారు. బయ్యారం మండలంలోని గురిమెళ్ల, గౌరారం, ఉప్పలపాడు, నర్సాతండా, వెంకట్రాంపురం పంచాయతీల్లో బుధవారం ఆయన రోడ్‌షో ద్వారా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ బంగారు తెలంగాణ పేరుతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. రానున్న ఎన్నికల్లో తనను గెలిపించాలని, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ అధికారంలోకి రానున్నందున నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల నుంచి వివిధ పార్టీలకు చెందిన నాయకులు కనకయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, నాయకులు అయ్యప్పరెడ్డి, సుజాత, జయశ్రీ, మధుకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. కాగా, ఎమ్మెల్యేగా కోరం కనకయ్యను గెలిపిస్తామని బుధవారం గార్లలోని కాటమయ్య గుడి వద్ద గౌడ కులస్తులు పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ సమక్షంలో ప్రతిజ్ఞ చేశారు. నాయకులు శ్రీనుగౌడ్, సమ్మయ్యగౌడ్, కృష్ణగౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్యారంటీలకు ప్రజల బ్రహ్మరథం

ఇల్లెందు: కాంగ్రెస్‌కు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని, ఆరు గ్యారంటీ పథకాలతో బ్రహ్మరథం పడుతున్నారని ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, డానియేల్, యదళ్లపల్లి అనసూర్య తెలిపారు. కోరం కనకయ్యను గెలిపించాలని కోరుతూ ప్రచారం చేయగా, కౌన్సిలర్లు, నాయకులు వారా రవి, నవీన్, లక్ష్మి, పత్తి స్వప్న, గోచికొండ శ్రీదేవి, సత్యనారాయణ, ఎస్‌కే.జానీ, ఈసం నర్సింహారావు మెయిన్‌రోడ్‌లో ప్రచారం చేయగా, సత్యనారాయణ, పత్తి స్వప్న, వారా రవి, నవీన్, సాంబమూర్తి, సూర్యం, శ్రీనివాస్, సదానందం, మహబూబ్, సారయ్య పాల్గొన్నారు.

ప్రజాసేవకే నా జీవితం అంకితం: ఎమ్మెల్యే వనమా





సుజాతనగర్: ప్రచారంలో మాట్లాడుతున్న వనమా, కొత్తగూడెంఅర్బన్: కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

సుజాతనగర్: వనమా వెంకటేశ్వరరావు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడనీ, కొందరు ఓట్లప్పుడే వస్తున్నారని, స్థానికుడు కావాలో, స్థానికేతరుడు కావాలో ఓటర్లు నిర్ణయించుకోవాలని పినపాక నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోనేరు సత్యనారాయణ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎడవల్లి కృష్ణ సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని మంగపేట, లక్ష్మీదేవిపల్లి, గరీబ్‌పేట, ఎస్సీ కాలనీ నిమ్మలగూడెం, పాత నిమ్మలగూడెం, కోమటిపల్లి, సీతంపేట బంజర, సీతంపేట, రాంజీతండా, రెడ్డిపాలెం, చింతలతండా, మర్రితండా, హరిజనవాడ, మాల బంజర, రాఘవాపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. కొత్తగూడెం అభివృద్ధి వనమాతోనే సాధ్యమని, అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి వనమా ఎంతో కృషి చేశారని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... ప్రజాసేవకే తన జీవితం అంకితం, మరోసారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే సుజాతనగర్ మండలాభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు. సీఎం కేసీఆర్‌ను ముచ్చటగా మూడో ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. కార్యక్రమంలో ఎడవల్లి కృష్ణ, భూక్యా విజయలక్ష్మి, మూడు గణేష్, బత్తుల వీరయ్య, భూక్యా రాంబాబు, మండె హనుమంతరావు, లింగం సత్తిరెడ్డి, కత్తి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

కొత్తగూడెంఅర్బన్: రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని వార్డు కౌన్సిలర్ వై.శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం 23వ వార్డు కూలీలైన్‌లో బీఆర్ఎస్ కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు విజయం కాంక్షిస్తూ ర్యాలీ, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రఘుమాచారి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం

సుజాతనగర్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భూక్యా విజయలక్ష్మి అధ్యక్షతన బుధవారం సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. సమావేశానికి ఐదు శాఖల అధికారులు హాజరయ్యారు. ఇద్దరు సర్పంచులు, ఇద్దరు ఎంపీటీసీలు మాత్రమే హాజరయ్యారు. అధికారులు నివేదికలు చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ టి.వెంకటలక్ష్మి, ఎంపీఓ ఖాన్, ఎంపీటీసీలు మానస, శోభారాణి, ఏఓ నర్మద, ఏఈ కిషన్, ఏపీఎం మీరాంబి, సర్పంచులు రవికుమార్, హేమకృష్ణ చైతన్య పాల్గొన్నారు.

పలువురు నేతల రాజీనామా

జూలూరుపాడు: బీఆర్ఎస్ పార్టీ జూలూరుపాడు మండల అధ్యక్షుడు, కాకర్ల ఎంపీటీసీ సభ్యుడు పొన్నెకంటి సతీష్‌కుమార్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పదవికి రాజీనామా చేస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావుకు బుధవారం రాజీనామా లేఖ పంపించారు. సతీష్ కుమార్ కాంగ్రెస్ గూటికి చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఇదే బాటలో పాపకొల్లు గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, పలు కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరనున్నారు. రాబోయే రోజుల్లో మరింతమంది పార్టీ వీడనున్నారని ప్రచారం జరుగుతోంది.

సీపీఎం నాయకుడు...

కాకర్ల గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు, జూలూరుపాడు సొసైటీ వైస్ చైర్మన్ చీమలపాటి భిక్షం పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు బుధవారం విలేకరులకు తెలిపారు. విద్యార్థి సంఘ నాయకుడిగా ఎస్ఎఫ్ఐలో సుదీర్ఘ కాలం కొనసాగారు. ఆ తరువాత సీపీఎం మండల కార్యదర్శిగా పని చేశారు. మూడు దశాబ్దాలుగా కాకర్ల ఎర్రవాగు ప్రాజెక్టు చెరువు సహకార సంఘం చైర్మన్‌గా కొనసాగుతున్న ఆయన అనివార్య కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రజాసంక్షేమానికే పెద్ద పీట: హరిప్రియ



హరిప్రియకు స్వాగతం పలుకుతున్న మహిళలు



ఇల్లెందులో ప్రచారానికి వెళ్తున్న హరిప్రియ, నాయకులు

ఇల్లెందు: గడిచిన పదేళ్లుగా ప్రజల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలుచేస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఇల్లెందు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి బానోతు హరిప్రియ తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ బీఆర్ఎస్‌ను ఆశీర్వదిస్తే మూడోసారి కేసీఆర్ సీఎం అయి అన్నివర్గాలను మేలు చేస్తారని చెప్పారు. ఇల్లెందు పట్టనంలోని పలు వార్డుల్లో బుధవారం ఆమె విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా హరిప్రియ మాట్లాడుతూ వార్డుల్లో ఇంటింటికీ వెళ్లినప్పుడు ప్రజాసంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని ప్రజలంతా గుర్తు చేస్తున్నారని తెలిపారు. మేనిఫెస్టోలో ప్రకటించినవే కాకుండా మరెన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌దని చెప్పారు.

ఇల్లెందు పట్టణంతో పాటు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. నియోజవర్గంలోని అన్ని మండలాలల్లో సమపాళ్లలో అభివృద్ధి జరిగిందని, ప్రతీ ఇంటికి సంక్షేమ ఫలాలు అందినందున మరోమారు తనకు అవకాశం కల్పించాలని హరప్రియ కోరారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకటగౌడ్, నాయకులు, ప్రజాప్రతినిధులు సయ్యద్ ఆజమ్, కటకం పద్మావతి, సామల మాధవి, వెంకట ప్రవీణ్‌నాయక్, బాస శ్రీనివాస్, జేకే శ్రీనివాస్, సుజాత, సందా బిందు, గిన్నారపు రజిత, పరుచూరి వెంకటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, రంగనాథ్, హరికృష్ణ, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



తనిఖీ చేస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్

పాల్వంచ: ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో అధికారులు నిఘాపై పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. బుధవారం స్థానిక కేఎస్పీ రోడ్‌లో ఎన్నికల ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు వాహనాలను తనిఖీ చేశారు. జిల్లా అధికారి భాస్కర్‌రావు ఆధ్వర్యంలో కార్లు, ఇతర భారీ వాహనాలను ఆపి వాహనాలను పరిశీలించారు. కార్లలో తీసుకెళ్తున్న సామగ్రిని పరిశీలించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ హరిబాబు, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జేబీఎస్ స్కూల్‌లో చోరీ

ఇల్లెందు: పట్టణంలోని జేబీఎస్ స్కూల్‌లో టీవీ చోరీ జరిగింది. మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తలుపులు పగులకొట్టి అందులోని 75 ఇంచుల టీవీని ఎత్తుకెళ్లారు. టీవీ సుమారు రూ.2 లక్షల విలువ చేస్తుందని, పాఠశాల యాజమాన్యం ఫిర్యాదు మేరకు సీఐ కరుణాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బుధవారం తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరిక

జూలూరుపాడు: పాపకొల్లు గ్రామానికి చెందిన కె.వెంకటనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌కు చెందిన 40 కుటుంబాలు బుధవారం బీఆర్ఎస్ వైరా ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ సమక్షంలో చేరారు. వీరందరికీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. అదేవిధంగా పడమటనర్సాపురం గ్రామ పంచాయతీ దండుమిట్ట తండాలో 30 కుటుంబాల వారు వెంకట్రామ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు.

విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరుకోవాలి



జామెట్రీ బాక్స్‌లు అందజేస్తున్న కిరణ్

ఇల్లెందురూరల్: ఉన్నత శిఖరాలు అధిరోహించడమే లక్ష్యంగా ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుంచే శ్రమించాలని మండలంలోని సుభాష్‌నగర్ హైస్కూల్ పూర్వ విద్యార్థి, ఎన్ఆర్ఐ తెల్లబోయిన కిరణ్ సూచించారు. పాఠశాలలో బుధవారం ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తనకు తొలి పాఠాలు అందించి తన ఉన్నతికి పునాదులు వేసిన సుభాష్‌నగర్ హైస్కూల్‌ను తాను ఎప్పటికీ మరవనని పేర్కొన్నారు. ఇక్కడ పదో తరగతి వరకు చదువుకున్న తాను ఉన్నత చదువులు చదువుకొని ప్రస్తుతం ఐర్లాండ్‌లో ఉద్యోగం చేస్తున్నానని వివరించారు. తాను చదివిన పాఠశాల విద్యార్థులకు సాయం చేయాలన్న సంకల్పంతో వంద మంది విద్యార్థులకు జామెట్రీ బాక్స్‌లు అందజేస్తున్నట్లు చెప్పారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉమాశంకర్, కిరణ్ విద్యార్థులకు జామెట్రీ బాక్స్‌లను అందజేశారు. తాను చదివిన పాఠశాలను గుర్తుంచుకొని విద్యార్థులకు తనవంతు సహకారం అందించిన పూర్వ విద్యార్థి కిరణ్‌ను హెచ్ఎం ఉమాశంకర్ అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోండి



పాపకొల్లులో పోలింగ్ కేంద్రంలో పరిశీలిస్తున్న పోలీస్ అధికారులు



ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్

జూలూరుపాడు: 30న జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతీఒక్కరు ఓటు హక్కు నిర్భయంగా వినియోగించుకోవాలని జూలూరుపాడు సీఐ శ్రీనివాస్ అన్నారు. బుధవారం భేతాళపాడు, గుండ్లరేవు, అన్నారుపాడు, పాపకొల్లు, జూలూరుపాడు, కాకర్ల, సురారం, గుండెపుడి, తదితర గ్రామాల్లో సీఐ శ్రీనివాస్, సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండర్ కులీదీప్ ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు, సీఆర్‌పీఎఫ్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్ (కవాతు) నిర్వహించారు. పాపకొల్లు హైస్కూల్, భేతాళపాడు యూపీఎస్‌లలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో సీఐ శ్రీనివాస్ ముచ్చటించారు. అనంతరం మాట్లాడుతూ.. ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు వారిలో మనోధైర్యం, నమ్మకం, ఆత్మవిశ్వాసం, భరోసా కల్పించేందుకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించినట్లు చెప్పారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలీసులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తారన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాస్ చెప్పారు. కార్యక్రమంలో జూలూరుపాడు, చండ్రుగొండ, అన్నపురెడ్డిపల్లి ఎస్ఐలు బి.పురుషోత్తం, రవి, షాహీన, ఏఎస్సై తిరుపతిరావు, సీఆర్‌పీఎఫ్ ఫోర్స్, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.